# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

బుధవారం - 6 - ఆగస్టు - 2025 : పేజీలు 8


## బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన భద్రతా ప్రమాణాలు




- జిల్లాలోని బ్యాంకు అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్షా సమావేశం
- సైబర్ నేరాలు పట్ల కస్టమర్లను అప్రమత్తం చేయడంలో బ్యాంకర్ల పాత్రపై సమావేశం

**అనంతపురం క్రైమ్ ఆగస్టు 5 మనంన్యూస్ :** జిల్లాలోని బ్యాంకులు, ఏటిఎం కేంద్రాల వద్ద భద్రతా ప్రమాణాలు... ప్రజలు సైబర్ మోసగాళ్ల బారినపడకుండా ఉండటంలో

మిగతా 2లో

# దంపెట్లకు 'శ్రీవెన్' ముప్పును సహించం

## 'మనం' కథనానికి స్పందన

*శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం దంపెట్ల గ్రామ శివారులో ఉన్న 'శ్రీవెన్ ఎన్విరాన్ టెక్నాలజీస్' నుంచి వెలువడుతున్న విషవాయువులతో దంపెట్ల గ్రామస్తుల ఇబ్బందులపై 'దంపెట్లకు శ్రీవెన్ విషం' శీర్షికతో మనం సంచలన కథనాన్ని ప్రచురించింది. స్పందించిన బిజెపి ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ హరీష్ బాబు మంగళవారం ఫ్యాక్టరీని సందర్శించి దంపట్ల పరిసర గ్రామాల ప్రజలకు ఫ్యాక్టరీ నుంచి ముప్పు సంభవిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇదిలా ఉండగా, విషం కక్కుతున్న ఈ ఫ్యాక్టరీ యజమాని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నటేష్ చౌదరి కావడం విశేషం. ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న విషవాయువులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దంపెట్ల గ్రామస్తుల అభిప్రాయాలతో, నటేష్ చౌదరి అక్రమాలను పాఠకులకు మరిన్ని కథనాల్లో అందించే ప్రయత్నం చేస్తాము.*



- ✦ బిజెపి ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్‌బాబు
- ✦ దంపెట్ల శివారులో ఉన్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నటేష్ చౌదరికి చెందిన 'శ్రీవెన్ ఎన్విరాన్ టెక్నాలజీస్ ఫ్యాక్టరీ' పరిశీలన

**అనంతపురం/బత్తలపల్లి,ఆగస్టు 05 మనంన్యూస్ :** శ్రీసత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం దంపెట్ల గ్రామ శివారులో ఏర్పాటు చేయబడిన శ్రీవెన్ టెక్నాలజీస్ మెడికల్ వ్యర్థాల నిర్వహణ కేంద్రానికి సంబంధించి ఇటీవల ప్రజల్లో తీవ్రమైన ఆందోళనలు, అభ్యంతరాలు వస్తున్న నేపథ్యంలో 'దంపెట్లకు శ్రీవెన్ విషం' శీర్షిక తో మనం కథనాన్ని ప్రచురించింది. ఈ నేపథ్యంలో నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు మంగళవారం స్వయంగా ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో హరీష్ బాబు శ్రీవెన్ యాజమాన్యప్రతినిధులతోసమావేశమైపర్యావరణ పరిస్థితులు,వ్యర్థాలనిర్వహణవిధానాలపైసమగ్రసమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే చర్యలను ఏమాత్రం ఉపేక్షించమన్నారు. పర్యావరణ భద్రతలు,

మిగతా 2లో





## ధర్మస్థళం శ్రీ మంజునాథ స్వామి భక్తులకు శుభవార్త



- తప్పుడు ప్రచారంను నమ్మకండి అవి వాస్తవం కాదు
- శ్రీ మంజునాథ స్వామి దేవాలయం అభివృద్ధి సేవా ట్రస్ట్ నిర్వాహకులు

**మడకశిర,ఆగస్టు 05,మనంన్యూస్:** కర్నాటకలోని దక్షిణ కన్నడ జిల్లా లో ప్రసిద్ధి గాంచిన శివ పుణ్య క్షేత్రమైన ధర్మస్థళ శ్రీ మంజునాథ స్వామి దర్శనం కోసం వచ్చే భక్తులకు యథావిధిగా స్వామి దర్శన భాగ్యం ఉంటుందని శ్రీ మంజునాథ స్వామి దేవాలయం సేవాట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఓ ముఖ్య ప్రకటన విడుదల చేసారు. ధర్మస్థళ క్షేత్రంలో రోజు 24గంటలు భక్తులకు కావాల్సిన సురక్షితంగా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. స్వామి వారి దర్శన సమయంలో

మిగతా 2లో



## జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నవోదయం జిల్లా కమిటీ సమావేశం

**పుట్టపర్తి ఆగస్టు, 5 మనంన్యూస్ :** జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ అధ్యక్షతన మంగళవారం నవోదయం జిల్లా కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పి. నాగమద్దయ్య, డిప్యూటీ కమీషనర్, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, అనంతపురము, వి, చంద్రశేఖర్ రెడ్డి, అసిస్టెంట్ కమీషనర్, ప్రొహిబిషన్ ఎక్సైజ్, అనం తపురము, ఎస్. గోవింద్ నాయక్, జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి, శ్రీ సత్య సాయి జిల్లా, ఆదినారాయన, ఇంచార్జ్ అడిషనల్ సూపరింటెండెంట్ అఫ్ పోలీసు, శ్రీ సత్య సాయి జిల్లా, ఆర్, సమత, జిల్లా పంచాయతి అధికారి, జి.కృష్ణప్ప,



మిగతా 2లో



# పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి

### ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ

**అనంతపురం, కలెక్టరేట్ ఆగస్టు 5 మనంన్యూస్ :**

జిల్లాలో గ్రామ వార్డు సచివాలయాల అంశాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పంచాయతీ సెక్టార్, జి ఎస్ డబ్ల్యూ ఎస్, తదితర అంశాలపై డిపిఓ, డిఎల్‌డిఓలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఈవో ఆర్డీలు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లాలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ,వార్డు సచివాలయలకు సంబంధించిన అంశాలలో ఎలాంటిఅల సత్వంప్రదర్శించకుండా పారదర్శకంగా ప్రాధాన్యత కల్పించి పెండింగ్ లేకుండా వాటిని వెంటనేపూర్తిచేయాలని ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ సిటిజన్ ఫీడ్ బ్యాక్ ను నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. ఆయా సచివాలయాల్లో దీనికి సంబంధించిన క్యూఆర్ కోడ్ పెట్టాలని ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలనిపేర్కొన్నారు. ప్రతిరోజు ఈ అంశాలపై పురోగతిని సాధించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే క్షేత్రస్థాయిలో సరిగా విధులు నిర్వర్తించని వారిపై చర్యలు తీసుకోవాలని

మిగతా 2లో



# 'మనం' కథనానికి స్పందన

## దంపెట్లకు 'శ్రీవెన్' ముప్పును సహించం

ప్రజలఆరోగ్యం,ప్రభుత్వం గౌరవంగా చూసే అంశాలపై ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తూ,శాస్త్రీయరీతికివిరుద్ధంగావ్యర్థాలనునిర్వహించడం అసహనీయ మైన పరిణామని పేర్కొన్నారు. ఇప్పటికే ఇక్కడ జరిగే వ్యర్థాల నిల్వ వ్యవస్థపై చుట్టుపక్కల గ్రామాల ప్రజల్లో తీవ్రమైన ఆందోళన నెలకొంద న్నారు. ప్రజ లకు భద్రత విషయంలో ఎలాంటి అశ్రద్ధ చేసినా సహించేది లేదన్నారు. కేంద్రాన్నిఅత్యంత శాస్త్రీయంగా, సురక్షితంగా నిర్వహించాల్సిన పూర్తి బాధ్యత యాజమాన్యంపైఉంటుందనిఆయనస్పష్టం చేశారు. అలాగే, ఈ వ్యవహారాన్ని తక్షణమే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికార శాఖల ద్వారా పూర్తి స్థాయిలో విచారణ జరిపించేలా చర్యలు చేపడతామని హరీష్ బాబు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో హరీష్ బాబు, మంత్రి కార్యాలయ సిబ్బంది, బిజెపి బత్తలపల్లి మండల అధ్యక్షుడు భాస్కర్,టిడిపిబత్తలపల్లిమండలకన్వీనర్ నారాయణరెడ్డి, ఆకులేటి వీరనారప్ప, పోతుకుంట రాజు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ధర్మస్థళం శ్రీ మంజునాథ స్వామి భక్తులకు శుభవార్త

ప్రశాంతంగా స్వామి వారి దర్శనం ఉంటుందన్నారు.ధర్మస్థళలో భక్తులకు అన్న ప్రసాదం నిర్వహించడం జరుగుతుందన్నారు.భక్తులు ఏ ఒక్కరు వచ్చి ధర్మస్థళం సమాచారం, మరిన్ని వివరాలు కావాలన్న దేవస్థానం ట్రస్ట్ కార్యాల యంలో సిబ్బంది అన్నివిధాలుగా సహకరిస్తారన్నారు. స్వచ్ఛత విషయంలో ఎలాంటి పరిస్థితి లలో కూడా రాజీ పడే ప్రసక్తే లేదన్నారు.వ్యవస్థలో ఎలాంటి లోటు పాట్లు లేవన్నారు.ఎదో ఒక పనికి రాని,ఏ ఒక్కరికి తెలియని యూ ట్యూబ్ ఛానల్‌లో ధర్మస్థళ క్షేత్రం పట్ల అనవసరంగా,నిరధారమైన తప్పుడు ఆరోపణలతోఅసత్య ప్రచారం జరుగుతుందని ఏ అంశం సత్యదూర మన్నారు. ఇలాంటి నకిలీ యూట్యూబ్ పట్ల ప్రజలు భక్తులు అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండల్సిందిగా వారు కోరారు. ధర్మ స్థళం ఇతిహాసం 800 సంవత్సరాల చరిత్ర కలిగి ఉందన్నారు.అదేదో పనికి రాని నకిలీ యూట్యూబ్ లో ప్రచారం అవుతున్న తప్పుడు ప్రచారంను ఏ ఒక్కరు నమ్మకండి,అలాంటి నకిలీ యూ ట్యూబ్ పట్ల భక్తులు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఆ నకిలీ యూ ట్యూబ్ లో జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని సేవా ట్రస్ట్ వారు ఓ ప్రకటనలోస్పష్టంగావివరించారు.శ్రీమంజునాథ్‌స్వామి వారి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు,కష్టాలు ఉండవని భక్తులు యథావిధిగా ధర్మస్థళంనకు విచ్చేసి శ్రీ మంజునాథస్వామివారినిదర్శించుకునిస్వామివారికృపకు పాత్రులు కావాల్సి ందిగాశ్రీ మంజునాథ స్వామి దేవాలయం సేవా ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.

## ప్రజల చేతిలో ప్రభుత్వంపై అవగాహన ర్యాలీ




**అగళి,ఆగస్టు5 మనంన్యూస్:** మండలపరిధిలోని ఇరిగేపల్లి పంచా యతీలో పంచాయతీ కార్యదర్శి మహేష్ఆధ్వర్యంలో మంగళవారం ప్రజల చేతిలో ప్రభుత్వంపై అవగాహన ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రజల వద్దకే సేవలు అనే కార్యక్రమం కు అంకురార్పణగా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సంబంధించిన 700 సేవలను మొబైల్ మనమిత్ర యాప్ ద్వారా పొందవచ్చుననీ అందులో 59 సేవలు మరియు ట్యాక్స్ లను భద్రతతో కూడిన మార్గదర్శకాలతో పన్నులు చెల్లింపు సర్వీసులను ప్రజలకు అందిస్తున్నామని ర్యాలీ ద్వారా ఇరిగేపల్లి పంచాయతీ కేంద్రం బస్ స్టాండ్ ఆవరణం నుండి గ్రామంలో వాడవాడల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు అవగాహన కార్యక్రమము చేపట్టడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర, ఉపాధ్యాయ బృందం, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి మహేష్, వీఆర్వో వరలక్ష్మి, మాజీ సర్పంచ్ నింగన్న,మాజీ ఎంపీపీ మల్లేష్, మాజీ చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షులు గొల్లహట్టి కరియన్న, గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నవోదయం జిల్లా కమిటి సమవేశం

జిల్లా విద్యా అధికారి,కే.మోహన్ రావు, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, శ్రీ సత్య సాయి జిల్లా, జి, రాజేంద్ర కుమార్, ఇ.డి, ఎస్.సి. కార్పొరేషన్, జి, జి, రెడ్డి బాలాజీ కుమార్, ఇ.డి. ఎస్.సి. కార్పొరేషన్, బి, నరసింహులు, అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరిం టెండెంట్, అనంతపురము హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా నందు నాటు సారా నిర్మూలనకై ప్రభుత్వం చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమం మంచి ఫలితాలను ఇచ్చిందని, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ మరియు ఫారెస్ట్ శాఖతో సమన్వయం చేసుకొని నాటు సారా నిర్మూలనకు గట్టి చర్యలు చేపట్టడంతో నాటు సారా ప్రభావిత 07 ప్రొహిబిషన్, ఎక్సైజ్ పరిధిలో 19 మండలాల్లో 53 గ్రామాలకు సారాభూతం నుండి విముక్తి లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లాలో నాటు సారా ప్రభావం కలిగిన 53 గ్రామాల్లో నిర్మూలన అయినట్లు గ్రామస్థాయి మరియు మండల స్థాయి కమిటీలు తీర్మానించడంతో మొత్తం జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా ప్రకటించుట పై సమావేశం ఏర్పాటు చేసి చర్చించి శ్రీ సత్యసాయి జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా ప్రకటించడం జరిగిందని తెలిపారు.నవోదయం తదుపరి దశలో భాగంగా శ్రీ సత్య సత్య జిల్లా నాటు సారా రహిత జిల్లాగా ప్రకటించినప్పటికీ తదుపరి నాటు సారా ప్రభావిత గ్రామాల్లో మళ్ళీ నాటు సారా పునరావృతం కాకుండా నిరంత నిఘా మరియు దాడులు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే సమవేశం లో జిల్లా కలెక్టర్ నవోదయం కార్యక్రమం పూర్తి వివిరాలు క్రింది విధంగా తెలియజేశారు. శ్రీ సత్య సాయి జిల్లాలో (7) స్టేషన్ల పరిధిలో (53) గ్రామాలు నాటుసారా గ్రామాలుగా గుర్తించడం జరిగింది,ఇందులో ఏ8, బి33, సి12 ఈ గ్రామాలు 19 మండ లాల పరిధిలో వున్నాయి.నవోదయం 2.0 ప్రారంభం అయిన రోజు నుండి ఇప్పటి వరకు 94 అవగాహనా సదస్సులు, 16 కళాజాత కార్యక్రమాలు చేపట్టడం 280 నాటుసారా కేసులకు సంబంధించి, నవోదయం నవోదయం 2.0 ప్రారంభం అయిన రోజు నుండి ఇప్పటి వరకు 140 కేసులు నమోదు చేసి ,146 మంది ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందని, ఈ కేసులలో 480 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకొని 13840 లీటర్ల బెల్లం ఊటను నేరప్రదేశములో ధ్వంసం చేయడం జరిగిందని, నాటుసారా నేరంలో ఉంటూ, మానివేసిన 65 మంది వ్యక్తుల వివరములు కలెక్టరు వారికి అందజేయడం జరిగినది వారికి ప్రభుత్వ సహకారంతో రీహాబిలిటేషన్ కల్పించుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ప్రతి నాటుసారా బాధిత గ్రామములో విలేజ్ లెవెల్ కమిటీ( వి ఎల్ సి )(సర్పంచ్, వీఆర్వో, మరియు పి మరియు పిహెచ్సి /ఈ సి ముగ్గురు సభ్యులు, మండల స్థాయిలో మండల లెవెల్ కమిటీ( ఎమ్మెల్సీ)ఏర్పాటు చేయడం జరిగింది, ఇందులో (4) నలుగురు సభ్యులు ఉంటారు. ఎక్సైజ్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ , పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ తహసీల్దార్ మరియు మండల పరిషత్ ప్రెసిడెంట్,.జిల్లా స్థాయిలో డిస్టిక్ లెవెల్ కమిటీ (డి ఎల్ సి ) - 4 సభ్యులతో - జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో పనిచేస్తూ, నాటుసారా రహిత జిల్లాగా ప్రకటిస్తుంది. ఇందులో (4) నలుగురు సభ్యులు ఉంటారు. వీరు జిల్లా కలెక్టరు , జిల్లా పోలీసు సూపరింటెండెంట్ , జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి, జిల్లా ఫారెస్ట్ అధికారి ఉంటారు. నాటుసారాను అరికట్టుటకు చేసిన దాడులలో భాగంగా, 253 మంది నాటుసారా నేరస్థులను మరియు 2 నల్ల బెల్లం వ్యాపారులను తహసీల్దార్ గారి ముందు సత్ప్రవర్తన కొరకు బైండోవర్ చేయడం జరిగింది. వీరిలో తిరిగి కేసులలో ముద్దాయిలుగు అరెస్టు అయిన కారణంగా, 2 వ్యక్తులు బ్రీచ్ అయిన కారణంగా, వారిని ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి, వారి నుండి మొత్తం రూ. 10,000/- ఫైన్ కట్టించడం జరిగింది.

# పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి

హెచ్చరికను జారీ చేశారు. అలాగే నెగటివ్ ఫీడ్ బ్యాక్ ఉన్న మండలాలను గుర్తించి ఆయా ఎంపీడీవోలకు డిప్యూటీఎంపీడీవోలకుమెమోలు జారీ చేయాలని ఆదేశించారు ఇలాంటి ఫీడ్బ్యాక్ ఉన్న మండలాలపై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేకశ్రద్ధతీసుకొని లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా తల్లికి వందనం, ఈకేవైసీ సంబంధించి మదర్ మరియు చైల్డ్ ఈ కేవైసీ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని, తల్లికి వందనం గ్రీవెన్స్ పెండింగ్‌లో ఉన్న వాటిని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఏపీ సేవా సర్వీసెస్ డాష్ బోర్డు మనమిత్ర క్యాంపెయిన్ లో పెండింగ్ పనులను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సిటిజన్ ఈ కేవైసీ ఆధార్ సీడింగ్ ఫర్ వాహన్ డేటా పెండింగ్ ను కూడా వేగంగా చేపట్టాలని, సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ కచ్చితంగా 100 శాతం నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలనిఆదేశించారు.హౌసింగ్‌ద్వారా గృహ ప్రవేశాల ప్రక్రియతో పాటు స్వమిత్ర గ్రామసభల నిర్వహణ తదితర వాటి అమలులో పెండింగ్ ఉన్న మండలాల్లో పనులు వేగవంతం చేయాలని సూచించారు.ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లనుఅన్నిచోట్ల పనిచేస్తున్నాయా లేదా గుర్తించ ేవిధంగాఅని క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని షెడ్లు లేని గ్రామాల్లో వాటిని ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టిని సారించాలని తెలిపారు. ప్రభుత్వం అయ్యే ఆర్ ఎస్ కాల్స్ ద్వారా సేవలు గురించి ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ స్వీకరించే అంశంలో నిర్లక్ష్యం చేయ రాదని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇంటింటి చెత్తసేకరణలో పలుమండలా ల్లో చాలా వరకు ఎక్కువగా నెగటివ్ రావడం జరిగిందనిభవిష్యత్తులోఅలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని ఇన్చార్జ్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమస్య సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్ జడ్పీ సీఈఓ శివశంకర్, డిపిఓ నాగరాజు నాయుడు, హౌసింగ్ పీడీ శైలజ, సిపిఓ అశోక్, జి ఎస్ డబ్ల్యూ జిల్లా కోఆర్డినేటర్ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# రైతులలకు స్మార్ట్ మీటర్లు బిగిస్తే ప్రజా ఉద్యమం తప్పదు

**తనకల్లు,ఆగస్టు 05 (మనంన్యూస్):** తనకల్లు మండలం విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్‌కి రైతుల పక్షాన సిపిఎం మండల శ్యాక తరుపున మం గళవారం కోటూరు సబ్ స్టేషన్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు.సిపిఎం నాయకులు మాట్లాడుతూగతతొమ్మిది సంవత్సరాల నుండి బిజెపి అధికారం లోకి వచ్చిన తర్వాత రైతులకు పేదలకు ఇబ్బందులు పెడుతున్నారు. కరెంటు మోటార్లకు స్మార్ట్ మీటర్లు అమర్చి రైతులు నెత్తిన పిడుగు పడేటట్లు వ్యవ హరిస్తున్నారు బిజెపి ప్రభుత్వం అదేవిధంగా అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం కరెంటు బిల్లులు పెంచి సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు భారం మోపుతున్నారు. స్మార్ట్ మీటర్ల పేర్లతో రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.స్మార్ట్ మీటర్లు రైతులకు అవసరం లేదని ఎన్నికల ముందు ధర్నా లు రాస్తారోకలు చేయడం జరిగింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ పరిపాలన బాగాలేదని చంద్రబాబు అదే బాటలు వ్యవహ రిస్తున్నారు స్మార్ట్ మీటర్లు పెట్టే విధానాన్ని రద్దు చేయాలనిఅధికచార్జీలను తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్రవ్యాప్తంగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది కావునరైతులు కార్మికులుకలిసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయుచున్నాము.

# బ్యాంకులు, ఏటిఎం కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన భద్రతా ప్రమాణాలు

బ్యాంకర్లు ఎలాంటి ముందస్తు అవగాహన చేపట్టాలి చర్యలు తీసుకోవాలి, తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ జగదీష్ స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ సమీక్షలో బ్యాంకు అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. ఆయన మాటల్లోనే ఆర్.బి.ఐ గైడ్లైన్స్ ప్రకారం ప్రతి బ్యాంక్ మరియు ఏటీఎంల వద్ద నిర్దేశిత భద్రతా ప్రమాణాలు తప్పక పాటించాలి.ప్రతి బ్యాంకు అదికారులు మీ బ్యాంకు ప్రవేశ/ నిష్క్రమణ మార్గాలు, చుట్టుపక్కల పరిసరాలు స్పష్టంగా కనిపించేలా సీసీటీవీ కెమెరాలు అమర్చుకోవాలి. ఎటిఎం ల వద్ద 24/7 పనిచేసే డే అండ్ నైట్ రికార్డు అయ్యి దృశ్యం క్లారిటీగా కనపడేలా అత్యాధునిక హెచ్ డి కెమెరాలను అమర్చడమే కాకుండా వాటి డేటా క్లౌడ్ స్టోరేజ్ లో నిక్షిప్తం చేసుకునేలా చర్యలు చేపట్టాలి. ఫిజికల్ సెక్యూరిటీ పరంగా బ్యాంకులుఏటీఎంల వద్ద గల కిటికీలు మరియు గ్రిల్ గేట్లు స్ట్రాంగ్‌గా ఉండే విధంగా చూసుకోవాలి షట్టర్లకు నాణ్యత కలిగిన తాళాలు ఉపయోగిం చాలి.సెక్యూరిటీ ఫైర్ సెక్యూరిటీ పరికరాల పనితీరును క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవాలన్నారు. రాత్రి వేళల్లో బ్యాంకు ప్రాంతంలో లైటింగ్ బాగా ఉండే విధంగా చూడాలి బ్యాంక్ నందు అత్యవసర ఫోన్ కాల్ నెంబర్లు మరియు సైబర్ క్రైమ్‌కు సంబందించిన హెల్ప్ లైన్ నెంబర్లను స్పష్టంగా బ్యాంకులో ప్రదర్శించాలిఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి బ్యాంకు అధికారులను సంప్రదించి నప్పుడు తక్షణ సహాయం కొరకు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం తెలియజేయాలి. 1930/ ఎన్సీఆర్పీ పోర్టల్ నందు కంప్లైంట్ చేయించిన తరువాత మాత్రమే పోలీసువారిని సంప్ర దించమని చెప్పాలి.సైబర్ నేరం జరిగిన తక్షణమే సదరు టోల్ ఫ్రీ నంబర్‌కు గోల్డెన్ హవర్‌లో కంప్లైంట్ చేయిస్తే తగు న్యాయం జరు గుతుంది.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ తో పాటు, డీఎస్పీలు మహబూబ్ బాషా, వి.శ్రీనివాస రావు, జిల్లా స్పెషల్ బ్రాంచి మరియు సైబర్ సెల్,డీసిఆర్బి, సిసిఎస్ సిఐలుధరణీకిశోర్, క్రాంతికుమార్, షేక్ జాకీర్, హరినాథ్ , వలీబాషా, ఎస్సైరాజశేఖర్‌రెడ్డి,లీడ్ బ్యాంక్ మేనేజర్ తో పాటు జిల్లాలోని 35 బ్యాంకులకు సంబంధించిన మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించండి

– స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయండి – జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



**పుట్టపర్తి, ఆగస్టు 05 మనంన్యూస్ :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేసి అంగరంగ వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అధికారులను ఆదేశించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆగస్టు 15న స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో జరగనున్న వేడుకల సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు, పరేడ్ గ్రౌండ్‌లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై మంగళవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే వేడుకల్లో.. జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను, వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. బారికేడింగ్, వైట్ వాష్ తదితర ఏర్పాట్లను చేయాలని ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమర యోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిథులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరైన వారికి తాగునీటిని సరఫరా, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని పుట్టపర్తి మునిసిపల్ కమీషనర్ ను ఆదేశించారు. ఆహ్వాన పత్రికలు, ప్రోటోకాల్అంశాలపై జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సంబంధించి జిల్లాలో సాధించిన ప్రగతినిచాటిచెప్పేలాశకటాలు,ఎగ్జిబిషన్‌స్టాళ్ళను ఏర్పాటు చేయాలని డిఆర్డీఏ, డ్వామా, హార్టికల్చర్, ఏపీఎంఐపీ, జల వనరుల శాఖ, వ్యవసాయము, ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, డియంహెచ్ఓ, ఆప్కో, చేనేత, తదితర శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పథకాల కు సంబంధించి సకటాలను ఏర్పాటు చేయాలని వివిధ శాఖల అధికారులను ఆదేశిస్తూ..ఇందుకు డ్వామా పిడి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ నోడల్ అధికారులను ఓవర్ అల్ ఇంఛార్జిగా నియమించారు. ఉదయం పెరేడ్ మైదానంలో, సాంస్కృతిక కార్యాక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండువగా సాగేలా సంసిద్ధం చేయాలని డీఈవోను ఆదేశించారు. నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీడిసిఎల్ అధికారిని ఆదేశించారు. పెరేడ్ మైదానంలో రంగు కాగితాలు, పూల అలంకరణతో శోభాయమానంగా తీర్చిదిద్దాలన్నారు. ఆయాశాఖల్లో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ అధికారులు, సిబ్బంది, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేయడానికి సంబంధిత ప్రతిపాదిత జాబితాను నిర్ణీత గడువు లోపు అందించాలని ఆదేశించారు. జాతీయ పతాక ఆవిష్కరణ,పోలీసులమార్చ్‌ఫాస్ట్‌లో ఎన్ సిసి కేడెట్లను భాగస్వామ్యం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా, అత్యంత జాగ్రత్తగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, స్థానిక ఆర్డీవో సువర్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 10న జరిగే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి



**పుట్టపర్తి ఆగస్టు 5 మనంన్యూస్** : బలవంతపు భూసేకరణపై ఈనెల 10న విజయవాడలోజరుగుతున్నరాష్ట్రసదస్సును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి అనే ముద్దు పేరుతో 2013 భూ సేకరణ చట్టం అమల్లో ఉండగా దీనిని తుంగలో తొక్కి అడ్డగోలుగా పోలీసు సైన్యాన్ని ఉపయోగించి రైతునుండిబలవంతంగా భూములను బదలాయింపు చేసుకుంటుందని, రాష్ట్ర అభివృద్ధికోసంఉపాధిఅవకాశాల కోసం సాగునీటి ప్రాజెక్టుల కోసం భూముల సేకరిస్తే ఎవ్వరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదు, కానీ అభివృద్ధి చాటున అవసరాలకు మించి భూమిని సేకరించడం ఆ భూములు లక్షల ఎకరాలుభూములుకార్పొరేట్‌శక్తులకుకట్టబెట్టడానికిప్రయత్నాలు జరుగుతున్నాయనీ , రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ,శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న షెడ్యూల్ పేరుతో బలవంతపు భూ సేకరణ చేస్తున్నారని. ఆయా ప్రాంతాల్లో ఉన్న ఈనెల10వతేదీనవిజయవాడలో జరుగుతున్న సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి ప్రవీణ్ కుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఈ. ఎస్ వెంకటేష్, అధ్యక్షులు వెంకటేష్ సహాయ కార్యదర్శి గంగాధర్ ,జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత నారాయణ వెంకటరమణ,పెద్దన్న వెంకట లక్ష్మమ్మ రామలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పనిచేయని ఈ మొబైల్ ఫోన్లు మాకొద్దు

**ఓడి చెరువు, ఆగస్టు 05,మనంన్యూస్:**
గత ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు సరఫరా చేసిన నాసిరకం మొబైల్ ఫోన్లు మాకొద్దంటూ మంగళవారం అంగన్వాడీ టీచర్లు..ఓడి చెరువు ప్రాజెక్ట్ ఆఫీసులో సెల్ ఫోను వెనక్కి తిరిగి ఇచ్చేశారు. ఓడి చెరువు ప్రాజెక్టు అధ్యక్షురాలు ఆశీర్వాదమ్మ, సెక్టార్, లీడర్లు జయమ్మ, శ్యామల, కళావతి, ఆదిలక్ష్మి, విమలమ్మ, సుజాత లక్ష్మీ నారాయణమ్మ, వరలక్ష్మి, చంద్రకళ ఆధ్వర్యంలో ఓడిసి, గౌనిపల్లి, గాజుగుంటపల్లి సెక్టార్ పరిధి లోని అంగన్వాడీ టీచర్లందరూ తమ సెల్ ఫోన్ లను ప్రాజెక్ట్ ఆఫీసులో అప్పగించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు మూకుమ్మడిగా



ఈ పని చేయని సెల్ ఫోన్లు మాకొద్దు అంటూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొన్ని యాప్ లు తొలగించాలని కోరుతూ నినాదాలు చేశారు. తాము ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకం కాదన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో సరఫరా చేసిన.. పని చేయని మొబైల్ ఫోన్లతో వేగలేక, అధికారుల ఒత్తిడి భరించలేక ఇటీవల కాలంలో చాలామంది అంగన్వాడీలు అనారోగ్యానికి గురై ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారని అన్నారు. దీంతోపాటు కొంతమంది వేధింపులు, పని భారం మోయలేక , మృతి చెందడం కూడా జరిగిందన్నారు. కావున అంగనవాడి కార్యకర్తలు పడుతున్న ఇబ్బందులను, కష్టాలను గుర్తించి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తమకు మంచి మొబైల్ ఫోన్లు,5 జీ సిమ్ములు, ట్యాబులను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రమణమ్మ, భారతి, విజయలక్ష్మి, సుహాసిని, యశోద, తదితరులు పాల్గొన్నారు

# వాట్సాప్ గవర్నన్స్ మనమిత్రాపై అవగాహన ర్యాలీ



**పుట్టపర్తి ఆగస్టు 5 మనం న్యూస్ :** పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి గ్రామంలో విద్యార్థులచే వాట్సాప్ గవర్న నెన్స్ మన మిత్రపై అవగాహన ర్యాలీని మంగళవారం నిర్వహించారు. ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు విద్యార్థులచే గ్రామంలో ర్యాలీని నిర్వహించి బస్టాండ్ ఆవరణంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మనమిత్ర వాట్సాప్ గ్రూప్ ద్వారా ప్రభుత్వం మన చేతుల్లో ఉంటుందని, మీ వివరాలను టెస్ట్ రూపంలో గానీ వాయిస్ రూపంలో గానీ పంపవచ్చునని ప్రభుత్వ వాట్సప్ నెంబర్ 9552300009 ఈ నెంబర్కు హాయ్ అని సందేశం పంపితే, మీకు కావలసిన సేవలను ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు. ఎలక్ట్రిసిటీ బిల్లు, దానికి అనుసంధానమైన ఫోన్ నెంబరు, తదితర వివరాలతో పాటు అన్ని తెలుసుకుని , మీరు లబ్ధి కోరే ప్రభుత్వ పథకాలు ఫలితం తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ, సెక్రటరీ సురేష్, డిజిటల్ అసిస్టెంట్, సిబ్బంది. పెడపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# జిల్లాలోని....వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు జారీ చేయాలి

వర్కింగ్ జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని తక్షణం పునరుద్ధరించాలి - మండల తహసిల్దార్ మారుతికి వినతి పత్రం అందజేసిన జర్నలిస్టులు

**గోరంట్ల ఆగస్టు 5 మనంన్యూస్ :** వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు వెంటనే జారీ చేయాలని అలాగే జర్నలిస్టుల పెండింగ్ సమస్యలనుపరిష్కరించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర మరియు జిల్లా కమిటీ పిలుపు మేరకు ఆగస్టు 5న రాష్ట్రవ్యాప్త కోర్కెల దినంలో భాగంగా గోరంట్ల తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మారుతిని కలసి గోరంట్ల మండలంలోని జర్నలిస్టులు డిమాండ్ల పరిష్కారం కోసం వినతిపత్రం సమర్పించారు. అదేవిధంగా ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్ జారీ చేయడంలో జాప్యం చేస్తుందని అప్లికేషన్లు లేకపోవడంతో జర్నలిస్టులు పలు సదుపాయాలను సౌకర్యాలను కోల్పోతున్నారన్నారు, గత ప్రభుత్వహయాంలో అడ్డగోలు నిబంధనలతో అసంబద్ధ నియమాలతో అక్రిడేషన్ల సంఖ్యను 9,000 కుదించిందని పాత అక్రిడేషన్ల గడువును పదేపదే పొడుగిస్తూ కొత్త అక్రిడేషన్లు ఇవ్వకుండా గత ప్రభుత్వం తీవ్రంగా వేధించిందన్నారు, దానితో అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్లు లేకపోవడమే కాకుండా వారికి హెల్త్ కార్డులు పొందే అవకాశాన్ని కోల్పోయారని తెలిపారు,గత ప్రభుత్వం అమలు చేసిన అడ్డగోలు నియమాలను సవరించి పనిచేస్తున్న జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్లు జారీ చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే అక్రిడేషన్లు నియమాల సవరణకు సంబంధించి కొత్త జీవో విడుదల కాలేదు అన్నారు, దాంతో గత ప్రభుత్వం నాటి అక్రిడేషన్లు మాత్రమే కొనసాగుతున్నాయన్నారు, ఈ ఏడాదిలో పాత అక్రిడేషన్లు గడువును ఇప్పటికే మూడుసార్లు పొడిగించాలని ప్రస్తుతం కొనసాగుతున్న అక్కడ గడువు ఆగస్టు 31 నాటికి ముగిస్తుందన్నారు, మరోసారి పొడిగించకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు, అలాగే రాష్ట్ర జిల్లా స్థాయి అక్రిడేషన్ కమిటీలలో జర్నలిస్టుల యూనియన్ కు ప్రాతినిధ్యం కల్పించాల న్నారు,



వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీం మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలని స్కీం అమలులో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి ఒక త్రేపాక్షిక పర్యవేక్షక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని తక్షణం పునరుద్ధరించాలన్నారు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలన్నారు, విశ్రాంత పాత్రికేయులకు ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న పాత్రికేయ పింఛన్ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ప్రారంభించాలని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా తమ డిమాండ్లను జిల్లా అధికారులకు మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తహసిల్దార్ మారుతి హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో బీరే ఈశ్వర్ రాయల్ ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు (వార్త నియోజకవర్గ స్టాఫ్ రిపోర్టర్) గోవింద రెడ్డి ( సాక్షి) బి సురేంద్ర నాథ్ (ఆంధ్ర జ్యోతి) ఖాజీ మస్తాన్ ఖాన్ ( పబ్లిక్ టుడే జిల్లా స్టాఫ్ రిపోర్టర్) కురుబ క్రిష్టప్ప (మనం రిపోర్ట్రర్)గంగాధర్ (ప్రజాదరణ ఎడిటర్) నందిని (షాడో పత్రిక ఎడిటర్ ఎడిటర్) లక్ష్మీ నారాయణ (ఆంధ్రప్రభ) వెంకటేష్( ప్రజాశక్తి) ఫక్రోద్దిన్ (జనం న్యూస్) ఇబ్రహీం (ది జర్నలిస్ట్)నరసారెడ్డి(సూర్య వెలుగు) వెంకట శివ (బి ఆర్ కే న్యూస్) తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై ఆర్డీవోకు వినతి

**కళ్యాణదుర్గం ఆగస్టు 05 మనం న్యూస్** : కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 5 మండలాలలో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమస్యలపై ఆర్డిఓ వసంత బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు గత కొన్ని సంవత్సరాలుగా అక్రిడేషన్ రెన్యువల్ చేస్తున్నారని ఇప్పటికైనా కొత్త అక్రిడేషన్ మంజూరు చేయాలని వెట రన్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు లింగ ప్రసాద్ కరణం తిప్పేస్వామి ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ సభ్యులు పూజారి మల్లికార్జున నియోజకవర్గ అధ్యక్షులు రవి నరసింహ రామకోటి ధనంజయ జయరాం తదితరులు పాల్గొన్నారు



## మహిళలకు - విద్యార్థినీలకు శక్తి యాప్ ఒక భద్రత కవచం



**హిందూపురం ఆగస్టు 05 (మనంన్యూస్)** : మహిళలకు,విద్యార్థినీలకు శక్తి యాప్ ఒక భద్రత కవచం లాంటిదని శక్తి యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని ఒకటవ పట్టణ పోలీసులు కోరారు. పట్టణంలోని మేళాపురంలో గల దీప్తి పాఠశాలలో మంగళవారం శక్తి యాప్ పై విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. మహిళలు, చిన్నారుల భద్రత రక్షణ కోసం పోలీస్ శాఖ శక్తి యాప్ ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. సెల్ ఫోన్‌లో ప్లే స్టోర్ ద్వారా శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకుంటే నిరంతరం ఓ సోదరుడు మీ వెన్నంటే తోడుగా ఉన్నట్లేనని పేర్కొన్నారు. చిన్నారులు అదృశ్యమైతే ఆచూకీ కనుగొనేందుకు వారి పేరు వయసు చివరిసారిగా చూసిన లొకేషన్ ఫోటోతో వివరాలు అప్లోడ్ చేస్తే పోలీసులు స్పందించి చర్యలు తీసుకుంటారు. డయల్ 100 డయల్ 112 నెంబర్లకు యాప్ ద్వారా నేరుగా కాల్ చేయవచ్చు అని సూచించారు.ఏడవ తరగతి విద్యార్థిని వైష్ణవి మాట్లాడుతూ తమ మొబైల్, ఇంట్లో ఫోన్లో శక్తి యాప్ ను ప్లే స్టోర్ ద్వారా ఏ విధంగా డౌన్లోడ్ చేసుకోవాలో, యూట్యూబ్లో యాప్ యొక్క ఉపయోగాలు గురించి వివరించింది. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ సుధాకర్, కొల్లప్ప, రమాదేవి, కరస్పాండెంట్ అబ్రహం కుట్టి, ప్రిన్సిపాల్ లూసీ, దీపు, షాజి, మెర్సీ షాజీ ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు తది తరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు వరం

– సూపర్వైజర్ కొండసాని రజిత



**కొత్త చెరువు ఆగస్టు 5 మనం న్యూస్** : తల్లిపాలు బిడ్డకు మొదటి వరమని సూపర్వైజర్ కొండసాని రజిత పేర్కొన్నారు.కొత్త చెరువు మండలం పోతుల కుంట అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా సర్పంచ్ మమత, సూపర్వైజర్ కొండసాని రజితలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ రజిత మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు వరమని, పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలన్నారు. తల్లిపాలు ఆరునెలలు ఇవ్వైవాలని, అనంతరం తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు పట్టడం వలన బిడ్డకే కాకుండా తల్లికి కూడా అనేక లాభాలతో పాటు ఆరోగ్యం చేకూరుతుందని తెలియజేశారు. న్యూబార్న్ బేబి కార్యక్రమంలో భాగంగా ఇంటి వద్ద మొక్కలు నాటి బిడ్డతో సమానంగా మొక్కను సంరక్షించాలన్నారు. అనంతరం గ్రామంలో తల్లులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ సృజన, మహిళా పోలీస్ విజయలక్ష్మి, పోతుకుంట పంచాయతీ అంగన్వాడీ కార్యకర్తలు సుబ్బలక్ష్మి, శ్రావణి, మాధవి, గీత, సరోజ, తల్లులు పాల్గొన్నారు

## కంచి కామాక్షమ్మ ను దర్శించుకొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కుటుంబం

**పుట్టపర్తి ఆగస్టు 5 మనంన్యూస్ :** పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి , పివికేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి ,కుమార్తె వన్ష్మా, కుమారుడు వియన్, కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి , సౌభాగ్యరాణి కంచి కామాక్షి అమ్మ వారిని కుటుంబ సమేతంగా దర్శించుకొన్నారు.ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు ఘన స్వాగతంపలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. అక్కడినుండి ఆలయ ప్రధాన అర్చకులు నటరాజా శాస్త్రి ని ఆయనగృహంలోకుటుంబసమేతంగకలసివారితో ఆశీర్వాదాలు తీసుకొన్నారు.



# పంట సాగు చేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు తప్పనిసరి





**నంబులపూలకుంట ఆగస్టు 5 మనంన్యూస్ :** మండలం పరిధి బందారు చెట్లపల్లి, పి కొత్తపల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన ఆయా గ్రామ సభల్లో మాట్లాడుతూ ఖరీఫ్ 2025 సం. సంబంధించి రైతులందరూ ఆయా రైతు సేవా కేంద్రాలను సంప్రదించి ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని ఆయన తెలిపారు. ఈ పంట నమోదు చేసుకోకపోతే సకాలంలో ప్రభుత్వం ఇచ్చే పంట నష్ట పరిహారం, క్రాప్ ఇన్సూరెన్స్ గాని, యాంత్రీకరణ మొదలగు పథకాలకు అనర్హులుగా గుర్తించబడతారు. కనుక ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి అని తెలిపారు.అలాగే పిఎం కిసాన్ పథకం కి సంబంధించి మండలంలో మొత్తం 6010 మంది లబ్ధిదారులకు గాను 2000 రూ. చొప్పున 1.20 కోట్లు అలాగే అన్నదాత సుఖీభవ కి సంబంధించి 6658 మంది లబ్ధిదారులకు గాను ఒక్కొక్క రైతుకు 5000 రూ. చొప్పున 3.32 కోట్లు రైతులు ఖాతాల్లో జమ అయ్యాయి అని వారు తెలిపారు. అలాగే అన్నదాత సుఖీభవకు సంబంధించి 255 మంది రైతులు ఎన్పీసీఐ%×% లింక్ అప్ పెండింగ్ లో ఉన్నవారు వారి యొక్క బ్యాంక్ అకౌంట్ కి ఆధార్ నెంబర్ ఎన్పీసీఐ లింక్ చేయించుకోవాల్సిందిగా వారు తెలిపారు. అలాగే లబ్ధి పొందని రైతులు ఎవరైనా ఉంటే పాస్ బుక్ మరియు ఆధార్ కార్డ్ జిరాక్స్ తో సమీపంలోని రైతు సేవా కేంద్రాలకు గాని లేదా మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. లోకేశ్వర రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీకృష్ణ నాయక్, ఆఫియా మరియు రైతులు పాల్గొన్నారు.

## గంగులకుంటలో 'పొలంపిలుస్తోంది'




**రాప్తాడు, ఆగస్టు 5,మనంన్యూస్:** రాప్తాడు మండలం గంగులకుంట లో వ్యవసాయశాఖఅధికారులు'పొలంపిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారి కృష్ణ చైతన్య మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ అధికారులసూచనలుపాటించిపంటలుసాగుచేయాలన్నారు.అన్నదాత సుఖీభవలోసమస్యలుతెలపాలన్నారు.పంటలనమోదునుపరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఓలు రంజిత, సుజిత, రైతు సేవా కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయునికి ఘన సన్మానం



**పెనుకొండ ఆగస్టు 5 మనంన్యూస్ :** మండల పరిధిలోని చంద్రగిరి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న గోనుగుంట్ల మధు సాధారణ బదిలీలలో భాగంగా స్థానిక మండలంలోని ఇస్లాపురం గ్రామం మండల పరిషత్ పాఠశాల కు బదిలీ అయిన సందర్భంగా మంగళవారం చంద్రగిరి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సింగిల్ విండో అధ్యక్షులు పోతిరెడ్డి పట్టు శాలువా,పూలమాలతోసత్కరించిమోమెంటోఅందజేసిఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పోతిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుడు ఒక మానవ నిర్మాణ శిల్పి,ఉపాధ్యాయుడువిద్యనుమాత్రమేకాదుజీవితాన్ని బోధిస్తాడని, ఉపాధ్యాయుని మాట, విద్యార్థి జీవితాన్ని మారుస్తుందని, శ్రమ, సహనం,సేవ ఈ మూడింటిని కలిపిన వ్యక్తే ఉపాధ్యాయుడన్నారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ పాఠశాలకు సహాయ సహకారాలు అందించిన సింగిల్ విండో అధ్యక్షులుపోతిరెడ్డికి,మండలవిద్యాశాఖఅధికారి -2 సుధాకర్ కు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాబయ్య,ఉపాధ్యాయులులాల్ పీరా, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలుగు యువత ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**కుందుర్పి, ఆగస్టు 05,మనంన్యూస్:** కళ్యాణ్ దుర్గం శాసనసభ్యులు అమిలినేనిసురేంద్రబాబు జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ సర్వజన హాస్పిటల్లో ఉన్న రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాక్ లను తెలుగు యువత ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. శాసనసభ్యులు, అమిలినేని సురేంద్రబాబు అలాగే కుందుర్పి మండల ఇంచార్జ్ ధర్మ తేజ ఆదేశాలతో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఏం చేసినా ప్రజలకు ఉపయోగపడే విధంగా చెయ్యాలని చెప్పడంతో తెలుగు యువత తమ వంతు సహాయంగా ఎమ్మెల్యే ఇలాంటి జన్మదిన వేడుకలను ఎన్నో జరుపుకోవాలని కోరుకుంటూ పేషంట్లకు పండ్లు బ్రెడ్ ప్యాక్ పంపిణీ చేశారు. పేషంట్లందరూ కూడా ఎమ్మెల్యే ని దీవించి మా ఎమ్మెల్యే చల్లగా ఉండాలని ప్రార్థించారు.

## బ్యాక్ వాటర్ రావడంతో నీటి మునిగిన పొలాలు

- మొక్కజొన్న పంట నీట మునగడంతో లబో దిబో మంటున్న రైతన్నలు
- ప్రభుత్వం తమను అన్ని విధాలుగా ఆదుకోవాలని రైతన్నల వేడుకోలు

**బెలుగుప్ప ఆగస్టు 5 మనంన్యూస్** : జీడిపల్లి రిజర్వాయర్ నిండిపోవడంతో అంకంపల్లి గ్రామానికి చెందిన పంట పొలాల్లో బ్యాక్ వాటర్ రావడంతో పంట పొలాలు నీట మునిగాయి. అంకంపల్లి గ్రామస్తుల తెలిపిన వివరాలు మేరకు బి. వెంకటేష్ అదేవిధంగా హరిజన ఎర్రి స్వామికి చెందిన మొక్కజొన్న పంట పూర్తిగా నీటితో నిండిపోవడం జరిగిందని వారు తెలిపారు. అంతేకాకుండా ఎర్ర స్వామికి చెందిన వేరుశనగ పంట కూడా పూర్తిగా ముంపుకు గురైందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కావున అందుకు సంబంధించిన అధికారులు స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అంకంపల్లి గ్రామానికి చెందిన రైతులు విజ్ఞప్తి చేయడం జరిగింది.





# రైతన్నల కళ్లల్లో ఆనందం కోసం సిఎం చంద్రబాబు నాయుడు తపన

✦ మడకశిరలో టిడిపి ఆధ్వర్యంలో ట్రాక్టర్లతో భారీ ర్యాలీ ✦ ఎమ్మెల్యే టీటీడీ సభ్యులు ఎంఎస్ రాజు



**మడకశిర,ఆగస్టు 05,మనం న్యూస్:** రైతన్నల కళ్ళల్లో ఆనందంకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతగానో తపన పడు తున్నారని ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం ఎస్ రాజు తెలిపారు.ఎన్నికల హామీలో భాగంగా ఇటీవలే అన్నదాత సుఖీభవ పథం ద్వారా పిఎం కిసాన్ సమ్మాన్ నిధి కలసి రూ 7వేలును సిఎం చంద్రబాబు రైతుల బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులను జమా చేసిన విషయం తెల్సిందే.ఈ నేపథ్యంలో మడకశిర పట్టణంలో టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం రైతులు,టిడిపి శ్రేణులు కలసి ట్రాక్టర్లతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహిం చారు.నియోజక వర్గంలోని 5మండలాలనుంచి ట్రాక్టర్లతో పట్టణంలోని శ్రీ మెట్టుబండ శ్రీ ఆంజ నేయ స్వామి దేవాలయం చేరుకుని ఎమ్మెల్యే తో పాటు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి తదితరులు పార్టీ శ్రేణులు,రైతులు కలసి స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపి,మహా మంగళ హారతి,తీర్థ ప్రసాదం స్వీకరించి అక్కడినుం%శీ%చి వారు ట్రాక్టర్ ఎక్కి రైరులతో కలసి పట్టణం గుండా పావగడ రోడ్డులోని శ్రీ చంద్రమౌళేశ్వర స్వామి దేవాలయం వరకు ట్రాక్టర్లతో భారీ ర్యాలీ చేపట్టారు.సిఎం చంద్ర బాబుకు అంతమంచి జరగాలని చంద్రబాబు సుఖీభవ అంటూ దీవించాలని ప్రతి ఒక్కరు దేవుళ్లను ప్రార్థించి కోరుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్ పథకాలన్నింటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నర న్నారు. ఇటీవల రైతు సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా మొదట విడతగా రూ 7వేలు రైతుల ఖాతాలోకి జమ చేసిన విషయం తెల్సిందేనన్నారు. మడకశిర నియోజకవర్గంలో ఉన్న రైతుల ఖాతాలోకి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా దాదాపుగా రూ 30 కోట్లు వేయడం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సంక్షేమం అభివృద్ధి దిశగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. దీన్ని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు గ్రామాల్లోకి వెళ్లి సూపర్ సిక్స్ హామీ చేయలేదని ప్రజల దగ్గరకు పోతే ప్రజలే వారిని చీకోడుతున్నారన్నారు.ఒకవైపు కూటమి ప్రభుత్వం సంక్షేమం దిశగా అభివృద్ధిలో ముందడుగు వేస్తూ పరిశ్రమలద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు , సూపర్ సిక్స్ హామీలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ , ఎన్టీఆర్ భరోసా పెన్షన్, అన్నదాత సుఖీభవ, మెగా డీఎస్సీ, ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రంలో ఉన్న మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం, చదువుకొనే విద్యార్థులందరికీ ఎంతమంది ఉంటే వాళ్ళందరికీ తల్లికి వందనం పథకం,ఆటో డ్రైవర్లకు శుభవార్త, వంటి అనేక పథకాలను అమ లురుస్తున్న విషయం తెల్సిందేనన్నారు.వైసిపి నాయకులు రోజుకో కుంభకోణంలో జైలు పాలవు తున్నారని అందులో భాగంగా అతిపెద్ద స్కామ్ అయినటువంటి లిక్కర్ స్కాంలో పెద్దపెద్ద నాయ కులు రోజు జైలుకు పోవడం జరిగిందన్నారు. నాసిరకం మద్యం తయారు చేయించి పేద ప్రజల ప్రాణాలతో చలగాటమాడిన నాయకులు ఏంతటి వారైనను సరే జైలు పాలు కావాల్సిందేనన్నారు. యువ నాయకులు,మంత్రి నారా లోకేష్ బాబు విద్యారంగంలోనూ ఐటీ రంగంలోనూ అనేక మార్పులు తెచ్చి ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ బడులు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో గ్రామాలలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను బాగు చేయడం కోసం యుద్ధ ప్రాతిపదికన ప్రతి గ్రామ పంచాయతీలో రూ 20 లక్షల నుంచి రూ 30 లక్షల వరకు సిసి రోడ్లు మంజూరు చేయించడంతో వాటి నిర్మాణం పనులుకూడా పూర్తి చేసిన విషయం తెల్సిందేనన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగర సాధికారత కన్వీనర్ వివిం పాండు రంగప్ప,టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కెఎన్ పల్లి సురేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, మున్సిపల్ చైర్మన్ నరసింహరాజు, మండల కన్వీనర్లు, సింగల్ విండో అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జులు, ప్రధాన కార్యదర్శులు, మాజీ ఎంపీపీలు,కౌన్సిలర్లు,సర్పంచులు,మాజీ సర్పం చులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు కూటమి నాయకులు, అన్నదాతలు పాల్గొన్నారు.



# అమరాపురం నుంచి మడకశిరకు వెళ్లే ప్రధాన ఆర్అండ్‌బి రోడ్డుపై తవ్వకాలు

– ప్రమాదంలో వాహన దారులు – ఆర్ అండ్ బి అధికారులు ప్రజలు పిర్యాదు



**అమరాపురం,ఆగస్టు 05,మనంన్యూస్:** అమరాపురం నుంచి మడకశిరకు వెళ్లే ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డులో చిట్నదుకు,కనకన పల్లి మధ్యలో పలువురు రాత్రికి రాత్రే రోడ్డుపై పెద్దగా త్రవ్వడంతో వాహనదారులు ప్రమాదంలో పడ్డారు. అతి సుందరంగా ఉన్న ఆర్ అండ్ బి రోడ్డును పలువురు తమ స్వలాభలకోసం రాత్రికి రాత్రే తవ్వడంతో వాహన దారులు తవ్వకాల చోట ద్విచక్ర వాహన దారులు పడిలేవడంతో ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు.ఇదే విషయమై పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు,ప్రయాణి కులు,వాహన దారులు మడకశిర ఆర్ అండ్ బి అధికారులకు పిర్యాదులు చేశారు.ఈ సందర్భంగా పలువురు వాహనల దారులు మాట్లాడుతూ అతిసుందరంగా ఉన్న ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డును కొందరు వారి స్వలాభం కోసం జేసీబీ ల ద్వారా రాత్రికి రాత్రే రోడ్డు ను తవ్వడమే కాకుండా పూర్తిగా డ్యామేజ్ చేయడంతో ద్విచక్ర వాహనదా రులకు అక్కడ చాలా ప్రమాదకరంగా రోడ్డు తయారైందని దింతో ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి రాత్రికి రాత్రి తవ్విన రోడ్డుపై తార్ రోడ్డువేసి రోడ్డుపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ము%శీ%దుజాగ్రత్త చర్యలు చేపట్టాలని,ఇక ముందుకూడా ఇలా రోడ్డు అక్రమ తవ్వకాలు జరగకుండా నివారి స్తూ కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా వాహన దారులు,మండల ప్రజలు కోరారు.ప్రధాన రోడ్డు త్రవ్విన చోట తక్షణమే మరమ్మత్తు చేపట్టాలని లేని పక్షంలో మడకశిర ఆర్ అండ్ బి డిఇఇ కార్యాలయంను దిగ్బంధం చేస్తామని ప్రజలు హెచ్చరించారు.



# పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు





**హిందూపురం రూరల్ ఆగస్టు 05 (మనంన్యూస్)** : స్టానిక మండల పరిధిలోని సంతేబిదనూరు మరియు బేవినహళ్లి గ్రామాల్లో ఆర్.సురేంద్ర నాయక్ మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కజొన్న మరియు కంది పంటల్లో తీసుకోవాల్సిన సమగ్ర పంటల యాజమాన్య పద్ధతులను రైతులకు తెలియచేయడం జరిగింది. అంతే కాకుండా అన్నదాత సుఖీభవ -పి. యం. కిసాన్ పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ. 7000 లు ఇవ్వడం జరిగింది. వీటికి సంబంధించిన ఏమైనా సమస్యలు ఉన్నచో వారి వారి రైతు సేవా కేంద్రం నందు సంప్రదించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి మహేష్ నాయక్ మాట్లాడుతూ వివిధ పండ్ల తోటలు, పూలతోటలు సాగుకు ప్రభుత్వ రాయితీలు ఇవ్వడం జరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పుష్పలత, రైతు సేవా కేంద్రం సిబ్బంది చంద్ర శేఖర్ మరియు రైతు సోదరులు శ్రీరాములు , అంజినప్ప ,నాగరాజు తదతరులు పాల్గొన్నారు.

# నగర పంచాయతీ చైర్మన్ నరసింహారాజుకు ఘన సన్మానం

– బిజెపి శ్రేణులు పురుషోత్తం ధర్మవరం సూరిలు



**మడకశిర,ఆగస్టు 05,మనంన్యూస్:** మడకశిర నగర పంచాయతీ చైర్మన్, వైస్ చైర్మన్ లుగా ఇటీవలే నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన నరసింహ రాజు ,ప్రభావతిలను బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తం, నాయ కులడు,సమాజ సేవకుడు ధర్మవరం సూరిలు శాలువా కప్పి,పూలహారాలు వేసి ఘనంగా సన్మానించారు.శుభార్ధిక భాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మడకశిర నగరపంచాయతిలో ఎక్కడ కూడా తాగునిటీ సమస్య లేకుండా,ప్రస్తుతం వర్షాకాలం కారణంగా డ్రైనేజిలు శుభ్రం,పరిశుభ్రత పనులతో పాటు,వీధిదీపాలు ఏర్పాటు,అవసరం ఉన్న చోట కొత్తగా సీసీ రోడ్డు తదితర అభివృద్ధి పనులు చేపట్టే దిశగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా బిజెపి శ్రేణులు కోరారు.నగర పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దెం దుకు బిజెపి తరపున తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు భరోసా నిచ్చారు.బిజెపి నాయకుల అభ్యర్ధనకు చైర్మన్,వైస్ చైర్మన్లు సానుకూలంగా స్పందించారని బిజెపి నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# హిరేగుంటునూరు శ్రీ ద్యామలాంభదేవికి విశేష పూజలు



**అమరాపురం,ఆగస్టు 05, మనంన్యూస్:** కుంచిటివక్కలిగర సోమేనళ్ళి జాన కల్లుగోత్రంనకుచెందినవారి కులదేవత అయిన కర్నాటక లోని చిత్ర దుర్గ జిల్లా హిరేగుంటు నూరు శ్రీ ద్యామ లాంభదేవికి శ్రావణమాసం రెండవ మంగళవారం సందర్బంగా విశేష ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవాలయం పూజా రప్ప మంజునాథ్ తెలి పారు.ఉదయం అమ్మవారికి వివిధఅభిషేకములు,కుంకు మర్చనలు జరిపి,వెండి బంగారు ఆభరణాలతో ప్రత్యేక అలంకరణ చేసి,మహామంగళ హారతి తీర్థ ప్రసాద వినియోగం గావించారు.దేవాలయం అభివృద్ధి కమిటీ సేవా సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న సంతర్పణ చేపట్టారు.ఈ కార్యక్ర మంలో ఈ ప్రాంత వాసులే కాక,కర్నాటక,ఉమ్మడి అనంతపురం జిల్లాలాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# పల్లె పల్లెనా 'మీ సమస్య.. మా బాధ్యత'

**రాప్తాడు ఆగస్టు 05 (మనంన్యూస్):** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరపు మురళి ఆదేశాలతో రాప్తాడులోని గాండ్లపర్తి, కొత్తపల్లి గ్రామాలలో ప్రజాఫిర్యాదువేదికనునిర్వహించారు. స్థానికులు తెలిపిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ కొండప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, కురుబ రాష్ట్ర అధ్యక్షులు రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కృష్ణయ్య,సింగల్‌విండోఅధ్యక్షులుమారూరుగోపాల్,మాజీ కన్వీనర్ నారాయణ స్వామి, క్లస్టర్ ఇంచార్జి రాము, నారాయణస్వామి, డీలర్ జయ చంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్‌రామానాయుడు,గంగాధర్, కృష్ణమోహన్, నాయకులు పాల్గొన్నారు.



# రైతుల సాగు లాభాలను అన్వేషణ ధ్యేయంగా పనిచేస్తాం

### కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య



**తనకళ్ళు,ఆగస్టు 05(మనంన్యూస్):** తనకల్లు మండలంలోని చౌడేశ్వరి రైతు ఉత్పత్తి దారుల సంస్థ అధ్యక్షులు టి.సరోజమ్మ అధ్యక్షతన మంగళవారం ఎఫ్ ఈఓ పని తీరు మరియు బోడ్ మెంబెర్స్ తో ఇంట్రాక్షన్ కావడం జరిగింది.ఈ కార్యక్రమం లో శ్రీ సత్య సాయి జిల్లా డిఆర్డిఏ వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ కే ఎన్ నరసయ్య అదేవిదంగా విజయనగరం పిడి శ్రీనివాస్ ఫణి గహాజరు కావడం జరిగింది.ఇక్కడ రైతులకు పంటల సాగు విధానం, వ్యవసాయం లో ప్రస్తుతం ఎలాంటి పంటలు పండి స్తున్నారు అని బోడ్ మెంబెర్స్ ని అడిగి వారితో మాట్లాడడం జరిగింది.అదేవిదంగా శ్రీ చౌడేశ్వరి రైతు ఉత్పత్తి దారుల సేవా కేంద్రం ని కుడా విజిట్ చెయ్యడం జరిగింది.మదనపల్లి రోడ్ లో ఎఫ్ఈఓ రైతు కలెక్షన్ సెంటర్ ని కూడా విజిట్ చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ రామ్మోహన్ సర్ (జీవనోపాదులు ఎల్ ఎచ్) కే.రవీంద్ర ఒడిసి క్లస్టర్ ఏరియా కోఆర్డినేటర్, జయంతి ఏపీఎం తనకల్లు,రమణప్ప ఏపీఎం ఎప్ఈఓ డి పీఎంఓ,పుట్టపర్తి సీసీ లు బాబ్జాన్, ప్రవీణ్, భాస్కర్, నాగార్జున, జహారబీ ఎప్ పీఓ సెక్రటరీ పెద్దక్క,ఎప్పీ ఓ అకౌంటెంట్ రైతులు హాజరు కావడం జరిగింది.

## ఉదుగూరు శ్రీ కెంచ మాంభదేవికి ప్రత్యేక పూజలు



**అమరాపురం,ఆగస్టు 05,మనంన్యూస్:** అమరాపురం మండలం, ఉదుగూరు గ్రామంలో వెలసిన కుంచిటి వక్కలిగర సోమేనళ్ళి జానకల్లు గోత్రం వారి కుల దేవత శ్రీ కెంచమాంభదేవికి శ్రావణమాసం రెండవ మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలునిర్వహించినట్లు దేవాలయం పట్టం పూజారప్ప సిద్దేశ్వర స్వామి తెలిపారు. ఉదయం అమ్మవారికి వివిధ అభిషేకములు, కుంకుమర్చనలు జరిపి ప్రత్యేక అలంకరణ చేసి నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి,తీర్థ ప్రసాద వినియోగం గావించారు.భక్తులకుఅన్నదానోహం చేపట్టారు.ఈకార్యక్రమంలోగ్రామస్తులేకాక మండలంలోని, కర్నాటకలోని వివిధ ప్రాంతాలకు చెందినసోమేనళ్ళిగోత్రంనకుచెందిన అన్నదమ్ములు,అక్కాచెల్లెమ్మలు,నెంటరు,కుల బాందవులు,అధికసంఖ్యలోభక్తులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాల తెలుగు కరపత్రికల విడుదల

**హిందూపురం ఆగస్టు 05 (మనంన్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నగరం గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు శంకర్ సమావేశ మందిరం లో 2025 సంవత్సరం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల తెలుగు కరపత్రికలను ఆంధ్ర ప్రదేశ్ మహిళా శిశు సంక్షేమం – గిరిజనాభివృద్ధి శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణిచే మంగళ వారం కరపత్రాల విడుదల చేయడం జరిగింది.మహిళా శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి సూర్య కుమారి ,గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి , బిపియన్ ఐ సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ ,హిందూపురం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి విశ్రాంత మెడికల్ సూపరింటెండెంట్డాకేశవులు ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారుల సమక్షంలో విడుదలచేసి తల్లి పాల ప్రాముఖ్యత మరియు ఇందులకు తల్లులకు అందించవలసిన సహకారం తల్లిపాల సంస్కృతి రక్షణపై మంత్రి,ముఖ్య కార్య దర్శి ,కలెక్టర్ ,మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు ప్రసంగించారు.




# తహసిల్దార్‌కు విలేకరుల వినతి



**చెన్నేకొత్తపల్లి ఆగస్టు 5 మనం న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా విలేకరుల సమస్యలపై జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలలో స్థానిక అధికారులకు జర్నలిస్టుల డిమాండ్ లను వినతి పత్రం అందజేసి ఆ డిమాండ్లను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక తహసిల్దార్ సురేష్ బాబు కు వినతి పత్రం అందజేశారు. ఇందులో ముఖ్యంగా జర్నలిస్టులు అందరికీ ఇంటి పట్టాలు అందజేయాలి , చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్‌కు స్థలం కేటాయించాలి, వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులను అందజేయాలి, అంతేకాకుండా వారికి గృహకల్పన చేయడం లాంటి డిమాండ్లను మండల రిపోర్టర్లు తహసిల్దార్ సురేష్ కుమార్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ విషయాన్ని పై అధికారులకు తెలియజేసి తగు చర్యలు తీసుకుంటామని జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. మండల విలేకరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే అంధకారమే...!

**- రాత్రిపూట అవస్థలు పడుతున్న ప్రజలు - గత వేసవి నుంచి ఇదే పరిస్థితి - రాత్రి సమయంలో విద్యుత్ అధికారుల ఫోన్ స్విచ్ ఆఫ్ - హెల్ప్ లైన్ నెంబర్ సైతం స్విచ్ ఆఫ్**

**నల్లచెరువు ఆగస్ట్ 05 మనం న్యూస్ :** చినుకు పడితే మండల కేంద్రం నల్లచెరువు అంధకారంతో అలుముకుంటోంది.తరచూ విద్యుత్కు అంతరాయం ఏర్పడుతోంది.దీంతో మండల కేంద్ర వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రాత్రి సమయాల్లో వర్షం పడితే చాలు మండల వాసులు మొత్తం ఇక జాగారం చేయాల్సిన పరిస్థితి నెలకొంటోంది. మండల కేంద్రంలోని ప్రజలను కరెంటు కష్టాలు వేసవి నుంచి వెంటాడుతున్నాయి.చిన్న చినుకు పడితే చాలు ఏదో ఒక సమస్య వచ్చి విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది.ఒకవైపు వర్షం మరోవైపు చీకటితో మండల కేంద్రం వాసులు సతమతమవుతున్నారు. రాత్రిపూటవిద్యుత్తుకుఅంతరాయంఏర్పడుతూఉండటంతో విద్యుత్ అధికారులు సైతం మరమ్మతులు చేయలేక ఇబ్బందులు పడుతున్నారు. ఈదురు గాలులతో ప్రారంభమవుతున్న ఈ సమస్యను పరిష్కరించడంలో విద్యుత్ అధికారులు విఫలమవుతున్నారని మండలవాసులు చర్చించుకుం టున్నారు.విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మండల ప్రజల పాలిట శాపంగా మారుతోంది. కొన్ని చోట్ల లూజ్ లైన్లు చెట్ల కొమ్మలతో విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతోంది. వర్షం కారణంగా రాత్రిపూట విద్యుత్కు అంతరాయం ఏర్పడిన ప్రతిరోజు టార్చ్ లైట్ పట్టుకొని విద్యుత్ అధికారులు విద్యుత్ స్తంభాల వెంట తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.వర్షంలో మూడు నాలుగు గంటలకు శ్రమిస్తే కానీ విద్యుత్ అంతరాయానికి కారణాలు తెలియని పరిస్థితి.సోమవారం రాత్రి 8 గంటలకు ఆగిపోయిన విద్యుత్ సరఫరా మంగళవారం తెల్లవారుజామున 2 గంటల వరకు రాకపోవడంతో మండల ప్రజల కష్టాలు అన్ని ఇన్ని కావు. ఒకవైపు వర్షం మరోవైపు, దోమలు,మరోవైపు ఉక్క పోత దీంతో పిల్లలు, వృద్ధులు నిద్రించడానికి పడిన పాట్లు వర్ణనాతీతం.ఈ క్రమంలో విద్యుత్తు సరఫరా ఎప్పుడు వస్తుందని విద్యుత్ అధికారులకు ఫోన్ చేసిన ఉన్నతాధికారులుసైతంస్విచ్ఆఫ్‌లుకావడంతోమండలప్రజలుఅసహనం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా గత వేసవిలో గంటకి ఐదు ఆరుసార్లు వచ్చి పోతుండడంతో దుకాణాలలో ఇళ్లల్లో ఎలక్ట్రానిక్స్ వస్తువుల సైతం పాడైపోయిన సంఘటనలు కూడాలేకపోలేదు.సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్కు అంతరా యం లేకుండాచూడాల్సినఅవసరంఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

# "టేకులోడు" సెటిల్మెంట్లలో రెవెన్యూ సిబ్బంది..!



**చిలమత్తూరు, ఆగష్టు 5, మనం న్యూస్:** అన్"సెటిల్".. ఈ పదమంటే రెవెన్యూ అధికారులకు, సిబ్బందికి చాలా ప్రీతి. రెవెన్యూ రికార్డుల్లో ఈ పదం ఉంటే వాళ్లకు పండగే. ఎన్నిసార్లైనా రైతులను కాళ్లరిగేలా ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటారు. భాగస్వామ్య రైతులు వారికి వారే సెట్టిల్ చేసుకున్నా.. రెవెన్యూ వారి చెవికెక్కదు. కంటికి కనబడదు. రైతుల భూములు రెవెన్యూ రికార్డుల్లోకి ఎక్కవు. నానా రకాల రూల్స్ అడ్డొస్తాయి. ఇప్పుడు ఇవన్నీ ఎందుకు అనుకొంటున్నారా? మండల పరిధిలోని రైతులు తమ అన్ సెటిల్ భూములను రెవెన్యూ రికార్డుల్లోకి నమోదు చేసుకోవడానికి ఏళ్ల తరబడి ప్రయత్నిస్తున్నారు. సంబంధిత అధికారులు ఎక్కడుంటే అక్కడికి వెళ్లేవారు. వారి చెప్పిన డాక్యుమెంట్లు ఇచ్చేవారు. 'పలానా రోజు రండి' అంటే పనులన్నీ విడిచిపెట్టి రైతులు వచ్చేవారు. అయినా అధికారులు అందుబాటులోకి వచ్చేది కష్టమే. ఒకవేళ అందుబాటులోకి వస్తే మరో రోజుకు వాయిదా. కానీ టేకులోడు రైతుల పరిస్థితి ఇందుకుభిన్నం.రైతుల వద్దకే రెవెన్యూ అధికారులు వాలిపోతున్నారంట. "మీ అన్ సెటిల్ భూమిని మేముసెటిల్‌చేస్తాం"అంటూ అడుక్కొంటు న్నారట. మండల రెవెన్యూ ఆఫీస్ కు చెందిన ఇద్దరు అధికారులుటేకులోడులోనేతిష్ట వేసినట్లు స్థానికులు చెబుతున్నారు. అధికారుల వ్యవహారం చూసిన రైతులు ముక్కుమీద వేలు వేసుకొంటు న్నారంట. ఇన్నాళ్ళూ తాము ఆఫీసుల చుట్టూ కాళ్ళరిగేలా తిరిగి, అధికారుల కాళ్ళు పట్టుకున్నా చేయని పనిని, ఇప్పుడు తమ కాళ్ళ బేరానికి వస్తున్నారని లోలోపలే నవ్వుకొంటు న్నారంట. కలిసొచ్చే కాలానికినడిసొచ్చేకొడుకుపుడతాడంటే ఇదేనేమో నని సెటైర్లు వేస్తున్నారు. పనిలో పనిగా మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ ఉన్న ల్యాండ్ అన్ సెటిల్‌బాధితులసమస్యలు ఇదే తరహాలో తీర్చాలని రైతులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం,తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష

### ఐసిడిఎస్ సూపర్ వైజార్ లీలావతి




**అగళి,ఆగస్టు05 మనంన్యూస్:** తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని తల్లిపాలు బిడ్డకు శ్రీరామ రక్ష అని మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి పేర్కొన్నారు.మంగళవారంమండల పరిధిలో తల్లిపాల వారోత్సవాలు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తొలుత మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడి సిబ్బంది, చిన్నారులు,తల్లిదండ్రులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అందరినీ సమావేశపరచి ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు ఓ అమృతంలా పనిచేస్తుందని ఆమె తెలిపారు. బిడ్డ పుట్టినప్పటినుంచి కనీసం ఆరు నెలలు పాటు బిడ్డకు తల్లిపాలు పట్టాలన్నారు.ప్రతి ఏడాది ఆగస్టు మొదటివారం లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరుపుకుంటూ ఉన్నామని ఆమె గుర్తు చేశారు. నవ జాతి శిశువులు సరైన ఎదుగుదల పట్ల తల్లిపాలు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడమే ఈ వారోత్సవాలు ముఖ్య ఉద్దేశం ఉన్నారు.ప్రస్తుతం ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం తల్లిపాల కంటే మెరుగైన ఆహారాన్ని తయారు చేయలేని పరిస్థితి నెలకొంది అన్నారు. అందుకే తల్లిపాల విశిష్టతను గర్భవతులు బాలింతలకు తెలిపేందుకు ప్రతి ఏడాది ఆగస్టు ఒకటో తేదీ నుంచి ఏడు రోజులపాటు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఆధునిక సమాజంలో చాలామంది తల్లులు బిడ్డలకు తల్లిపాలు పట్టడం లేదని కొంతమంది ఉద్యోగస్తులు,తమ బిజీ లైఫ్ లో కొంతమంది సౌందర్యం తగ్గుతుందని భావనతో అపోహ వంటి కారణాలతో పిల్లలకు డబ్బా పాలను అలవాటు చేస్తున్నారని తెలిపారు.ఈ అలవాటు శిశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఈ పరిస్థితులలో శిశువులకు పట్టాల్సిన అవసరం వాటి వల్ల కలిగే ప్రయోజనాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించమన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు నరసమ్మ శిల్ప రమామని లక్ష్మీదేవి తిమ్మక్క గీతా బాయి కాంతమ్మ నాగరత్నమ్మ, హెల్త్ సూపర్వైజర్ జయమ్మ, ఆశా కార్యకర్తలు, గర్భవతులు, చిన్నారులు,చిన్నారుల తల్లిదండ్రులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## వైకాపా నాయకుల ఆధ్వర్యంలో బాబుషూరిటి మోసం గ్యారెంటీ కార్యక్రమం



**అగళి, ఆగస్టు 05 మనంన్యూస్:** మండల పరిధిలోని , పి బ్యాడిగెర పంచాయతీలో వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో మంగళవారం మండల పార్టీ కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, నాయకుల ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సందర్భంలో అప్పటి తెదేపా అధ్యక్షుడు ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంవత్సరం పాలన పూర్తి చేసుకుని నెల రోజులు గడిచినా ప్రజలకు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు వాటి అమలు తీరు గురించి మాట్లాడుతూ అరకొరగాఅమలుచేస్తున్నారన్నారు.గతంలోఏపథకాలు వచ్చేవి?ఏఏ పథకాలు అందుతున్నాయి?తదితరవాటిని ఇంటింటికివెళ్ళి ప్రజలకు వివరించడానికి కమిటీలతో ప్రణాళికలు తయారు చేస్తున్నారు. గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని కానీ ఈ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక పోయిందని బాబు సురిటీ మోసానికి గ్యారెంటీ అని నినాదాలతోతెలిపారు.ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ స్టుడియో శ్రీనివాస్, మాజీ మండల కన్వీనర్ మహేంద్ర, మండల పరిశీలకులు సాయి లీల, జయకుమార్,కంబదపల్లినాగేంద్ర,ఎంపిటిసిమంజులసతీష్, విమలసదా నందారాధ్య, సర్పంచులు బ్యాడిగెర సర్పంచ్ తనయుడు మధు, నాగరాజు, గంగాధర,రామచంద్రప్ప,గంటెనాగరాజు,ఇరిగేపల్లిగిరీష్, కెంకెరతిమ్మ రాయప్ప,వినయ్,పాండు,వైకాపాశ్రేణులు,నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

## గుత్తి పోలీస్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిఎస్పి శ్రీనివాసులు



**గుత్తి రూరల్ ఆగస్టు 05 (మనంన్యూస్) :** గుత్తి పట్టణంలోని పోలీస్ కార్యాలయం నందు గుత్తి మండల పరిధిలో ప్రమాదాలు నివారణ పై చర్యలు చేపట్టాలని మంగళవారం డిఎస్పి శ్రీనివాసులు పోలీసు అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ హైవే గుత్తి పరిసర ప్రాంతాలలో ఉన్నందున ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని ప్రమాదాలు జరుగు ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలనివారుసూచించారు.అందులోభాగంగా గుత్తి పోలీస్ కార్యా లయంను తనిఖీలు నిర్వహించి పోలీసు అధికారులకు వారు నిర్వహించు బాధ్యతలను తెలియజేశారు. కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై సురేష్పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సురేంద్రబాబు పుట్టినరోజు వేడుకలో పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు



**కళ్యాణదుర్గం ఆగస్టు 5 మనంన్యూస్ :** మాజీ మున్సిపల్ చైర్మన్ బిక్కి రామలక్ష్మి గోవిందప్ప ఆధ్వర్యంలో పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతికష్టాల్లోఉన్నవారిని ఆదుకొనే ఆపద్భాంధవుడు మన కళ్యాణదుర్గం నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడే నిరంతర కృషివలుడు మన ప్రియతమ నేతఅమిలినేని సురేంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా వాల్మీకి సర్కిల్ నందు భారీకేక్కట్చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు సూగేపల్లి నరేష్,ఉపాధ్యక్షులుతలారిరమేష్,మాజీడీలర్లుదాసరి వెంకటేశులు, బసవరాజు, యూనిట్ ఇంచార్జ్ పూజారి నరేష్, డీలర్ బూత్ కన్వీనర్ పొగాకుల మోహన్, వార్డు సెక్రటరీ తల్లారి ప్రతాప్, పూజారి గణేష్, మరియు ఆర్పీలు, వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించండి

ధర్మవరంలో జర్నలిస్టుల డిమాండ్స్ డే కార్యక్రమం – ఆర్డీఓ కార్యాలయం ఏఓకు వినతిపత్రం



**ధర్మవరం ఆగస్టు 05 మనంన్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని ఏపీయుడబ్ల్యూజే కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జర్నలిస్టుల డిమాండ్స్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కార్యాలయ అధికారిణి కతిజన్ కుబ్రాకు పలు సమస్యలపై ఏ.పి.యు. డబ్ల్యూ.జె నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజే ధర్మవరం రెవిన్యూ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జానపాటి మోహన్, జాంపుల అజయ్ నాయుడు తదితర నాయకులు మాట్లాడుతూ ధర్మవరంపట్టణంలో ప్రెస్ క్లబ్ను ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా అర్హులైన ప్రతి విలేకరికి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. వెటరన్ జర్నలిస్టులకు ఫించన్ సదుపాయాన్ని కల్పించాలన్నారు. అధికారంలోకి రాక ముందు ప్రమాద భీమా, ఇంటి స్థలాలు మంజూరు వంటి సదుపాయాలను కల్పిస్తామని కూటమి పార్టీ నాయకులు హామీలిచ్చారన్నారు. సమాజానికి సేవలందించిన జర్నలిస్టులు శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపడానికి వారి సీనియారిటి, వయసు ప్రాతి పదికన ఫించన్లు మంజూరుచేయాలన్నారు.ఇప్పటికే కొన్ని రాష్ట్రాలలో పింఛన్లు ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యూజె రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జీవి నారాయణ, గౌరవాధ్యక్షులు విజయ్ భాస్కర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు బావిశెట్టి. జిల్లా నాయకులు రాంప్రసాద్, రమేష్ నాయుడు, మదనాపు రామాంజినేయులు, గురు ప్రసాద్(గోల్డ్), బిల్లే జయశంకర్, నామాల నాగేంద్ర, సంద్ర రమేష్, సాకే ఆదినారాయణ, మదనాపు శ్రీనివాసులు, తాడిమర్రి ఆదినారాయణ, సాకే శ్రీనివాసులు, ఆర్. రమణ, ఇలియాజ్, వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపాటి వర్షానికి నీటిమహమైతున్న అంగన్వాడి కేంద్రం

**డీ.హీరేహాళ్ మనం న్యూస్ :** చిన్నపాటి వర్షానికే అంగన్వాడీ కేంద్రాం నీటిమహమై పిల్లలు ఇబ్బందులు గురవుతున్నారు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరిచారు వివరాలు ఇలా మండల పరిధిలోని మల్పనగుడి గ్రామం నందు అంగన్వాడి కేంద్రం నాకు ప్రభుత్వ భవనం లేక ఆర్డిటి స్కూల్ యందు విద్యార్థులకు వసతి కల్పించినది అందరికీ వితీత మే వర్షం కురిస్తే చాలు పసి కు నలు పాఠశాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు అంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయంపై స్థానిక మండల్ డెవలప్మెంట్ అధికారి కు పలుమార్లు విన్నవించుకున్న ఫలితం శూన్యం అంటూ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పసికూనలపై అధికారులు దయవుంచి ఇప్పటికైనా స్పందించాలని వెంటనే నీళ్లు నిలభాడకుండా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు ప్రభుత్వం పిల్లలపైనిర్లక్ష్యం వీడీ అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేసి పిల్లల పట్ల దయవుంచి అన్ని వసతులు కల్పించే విధంగా కృషి చేయాలని గ్రామ ప్రజలు పిల్లల తల్లిదండ్రులు కోరారు



## ప్రజలకు ఇబ్బంది లేనిచోటుకు బయో మైనింగ్ వ్యర్థాలను తరలించండి

నగర మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం క్రైమ్ ఆగస్టు 5 మనంన్యూస్ :** నగర ప్రజలకు ఇబ్బంది లేని చోటుకు బయో మైనింగ్ వ్యర్థాలను తరలించాలని నగర మేయర్ మహమ్మద్ వసీం అధికారులను ఆదేశించారు. డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న బయోమైనింగ్ లో వెలువడుతున్న వ్యర్థాలను నగరంలోని ఎస్ఎస్ ట్యాంక్ లోకి తరలిస్తుండతో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు.దీంతో మేయర్ మహమ్మద్ వసీం అధికారులు, సంభందిత కాంట్రాక్టర్, నాయకులు,స్థానికులతో కలసి ఎస్ఎస్ ట్యాంక్ ను మంగళవారం పరిశీలించగా అక్కడికి తరలిస్తున్న విషయం మాకు తెలియ దని అధికారులు మేయర్ కు చెప్పడంతో ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ నగర ప్రజలకు ఇబ్బందిగా మారిన డంప్ యార్డ్లో బయోమైనింగ్ చేపట్టడం స్వాగతిస్తామన్నారు.అయితే గతంలో నగరానికి మంచినీరు అందించిన ఎస్ఎస్ స్టోరేజ్ ట్యాంక్ లో బయోమైనింగ్ వ్యర్థాలను వేయడం వల్ల ఆ ప్రాంతం కలుషితమవడం,దుర్గంధం వ్యాపించి చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలకు ఇబ్బందిగా మారే అవకాశం ఉంటుందన్నారు.అంతేకాకుండా ఎస్ఎస్ స్టోరేజ్ ట్యాంక్ ను వినియోగంలోకి తెచ్చి పాతురు ప్రాంతానికి మంచినీటి సరఫరా చేయాలని ఇప్పటికే నగంాపాలక ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించడంతోపాటు ప్రతిపాదనలు సిద్ధం చేశారన్నారు. పీఏబీఆర్ నీటిని కెనాల్ ద్వారా ఎస్ ఎస్ ట్యాంకులో ఏర్పాటు చేయబోతున్న సంపులోకి విడుదల చేసిన అనంతరం నీటిని శుద్ధి చేసి నగరంలోని పలు ప్రాంతాలకు తాగునీరు అందించాలని నిర్ణయించారన్నారు. బయోమైనింగ్ వ్యర్థాల వల్ల భూగర్భ జలాలు కలుషితమయ్యే అవకాశం ఉన్నందునగతంలో ఏ విధంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా బయోమైనింగ్ వ్యర్థాలను తరలించారో అదే రీతిలో చేయాలని కాంట్రాక్టర్ కు సూచించామన్నారు. అయితే అధికారులు కూడా ఇక్కడికి బయోమైనింగ్ వ్యర్థాలను తరలిస్తున్న విషయం మాకు తెలియదనడం ఆశ్చర్యంగా ఉందని,అధికారులు ఫీల్డ్ లో పర్యటిస్తే ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కావని సూచించారు.మేయర్ వెంట ఎస్ఈ రాజశేఖర్, డిఈ సత్య నారాయణ వైసీపీ నాయకులు గంగాధర్, లక్ష్మన్న,దాదా, ఖాలందర్,కాకర్ల శీనా,మషూద్ లతోపాటు స్థానికులు రఫీ, సిరాజుద్దీన్ ,రాజశేఖర్ ప్రకాష్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, ఆనంద్ ,చందూ ,బాషా మార్కెట్, బాలాచారి,ముత్యాలు రెడ్డి, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడి పల్లి మల్లినమడుగు గ్రామాల్లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ

– రొళ్ల జడ్పీటీసీ అనంతరాజు



**రొళ్ల,ఆగస్టు 05,మనంన్యూస్:** రొళ్ల మండలం బిజీ హళ్లి పంచాయతీలోని టిడి పల్లి,పంచాయతీ కేంద్రమైన మల్లినమడుగు గ్రామాలలో మంగళవారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించినట్లు రొళ్ల జడ్పీటీసీ బి.అనంతరాజు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంచార్జి ఈరలక్కప్ప తదితరులు హాజరయ్యారు.ఈ సందర్బంగా జడ్పీటీసీ మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,వైఎస్ఆర్సీపీ వ్యవస్థాపక అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి అన్నివర్గాల ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు.ఎన్నికల్లో చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలకు తిలోకదాలిచ్చి,ప్రభుత్వ పాలన గాలికి వదిలేసి రెడ్ బుక్ రాజ్యాంగం అమలుచేస్తూ వైసీపీ ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ జైల్లో పెట్టించడమే ద్యేయంగా చంద్రబాబు,లోకేష్ లు పనిచేస్తున్నారన్నారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి పట్ల ప్రజల్లో రోజు రోజుకు పెరుగుతు న్న ఆదరణను చూసి తండ్రి,కొడుకులకు నిద్రపట్టడం లేదన్నారు. వైసీపీ శ్రేణులకు ఎన్ని ఇబ్బందులు పెట్టినను భయపడే ప్రసక్తే లేదని,వైసీపీ శ్రేణులకు జగనన్న అన్ని విధాలుగా అండగా ఉంటారని జడ్పీటీసీ గుర్తు చేసారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నరసింహ రెడ్డి,జె సిఎస్ కన్వీనర్ నాగేంద్ర,సర్పంచులు,మండలంలోని ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.



# అనంతలో భారీ వర్షం..



శ్రీకంఠం సర్కిల్

అనంతపురం నగరం మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి జలమయమయ్యింది. ప్రధాన కూడలన్నీ వర్షపు నీటి ప్రవాహంతో వాగులను తలపించాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉక్కపోతతో ఇబ్బంది పడిన నగరవాసులు సాయంత్రం కురిసిన భారీ వర్షంతో ఉపశమనం పొందారు.

– ఫోటోలు కే.లక్ష్మీనారాయణ

కమలా నగర్





రాజు రోడ్డు



డీసీఎంఎస్ రోడ్డు

# బాల్య వివాహాల వలన ఎన్నో అనర్థాలు




**పుట్టపర్తి ఆగస్ట్ 5 మనంన్యూస్** : బాల్య వివాహాలు చేయడం వలన తల్లి బిడ్డలు అనారోగ్యాల బారిన పడటమే కాక ఎన్నో అనర్థాలు సంభవిస్తాయని ,పుట్టపర్తి ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత పేర్కొన్నారు. మండల పరిధిలోని యనమలపల్లి,కోవెల గుట్టపల్లి అంగన్వాడి కేంద్రాల్లో, తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లు లతో సమా వేశం నిర్వహించారు .మీ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత బాల్య వివాహాల వలన సంభవించే అనర్థాలు గురించి వివరించారు. అనంతరం ఎనమలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆషా డే సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగార్జున, సూపర్వైజర్ చంద్రకళ ,సూపర్వైజర్ రమణ, సి హెచ్ ఓ శివరాం, ఏఎన్ఎం లు పరిమళా, సరస్వతి, అనురాధ ,మండల పరిధిలోని ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు సులోచన, సుజాత ,జ్యోతి ,లక్ష్మి, రామేశ్వరి, శైలజ ,గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చేతలో ప్రభుత్వం – ప్రజల వద్దకే సేవలుపై ర్యాలీ

**గుత్తిరూరల్ ఆగస్టు 05 (మనంన్యూస్):** గుత్తి పట్టణం నందు మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా ఆధ్వర్యంలో మంగళవారం ప్రజల చేతిలో ప్రభుత్వం – ప్రజల వద్దకే సేవలు అనే కార్యక్రమం కు అంకురార్పణగా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సంబంధించిన 700 సేవలను మొబైల్ మనమిత్ర యాప్ ద్వారా పొందవచ్చుననీ అందులో 59 మునిసిపల్ సేవలు మరియు ట్యాక్స్ లను భద్రతతో కూడిన మార్గదర్శకాలతో పన్నులు చెల్లింపు సర్వీసులను ప్రజలకు అందిస్తున్నామని ర్యాలీ ద్వారా స్థానిక సాయిబాబా గుడి నుండి గాంధీ సర్కిల్ వరకు అవగాహన కార్యక్రమము చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ రాంబాబు,శానిటరీ ఇన్స్ పెక్టర్ మహబూబ్ భాషా,హెల్త్ అసిస్టెంట్ నెట్టికళ్ళు, మెప్మా అధికారులు చంద్రశేఖర్, ప్రసన్నబాబు, సచివాలయ సిబ్బంది, మెప్మా ఆర్.పి లు, స్వయం సహాయక సంఘ సభ్యులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# చికెన్ తూకాల్లో తేడాలుంటే కేసులు

లీగల్ మెట్రాలజీ (తూనికలు, కొలతలు శాఖ) అసిస్టెంట్ కంట్రోలర్ పగడాల సుధాకర్



**అనంతపురం ఆగస్టు 5 మనంన్యూస్** : వినియోగదారులకు తూకం వేసి చికెన్ విక్రయించే వ్యాపారు లందరూ కూడా తూనికలు కొలతల శాఖ ద్వారా సీలు వేసి ధృవీకరించబడిన తూకం రాళ్లు, డిజిటల్ స్కేల్, వేయింగ్ మిషన్, త్రాసులను మాత్రమే వాడాలని లీగల్ మెట్రాలజీ శాఖ ఉమ్మడి అనంతపురం జిల్లా అసిస్టెంట్ కంట్రోలర్ పగడాల సుధాకర్ గారు తెలిపారు. చికెన్ సెంటర్ల నిర్వాహకులు ధ్రువీకరించని వేయింగ్ మిషన్లను వినియోగించి చికెన్ అమ్మకాలు చేస్తే కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానా కూడా విధిస్తామని లీగల్ మెట్రాలజీ (తూనికల్లు కొలతలు) శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ పగడాల సుధాకర్ గారు హెచ్చరించారు. చికెన్ సెంటర్ల లో తూకాలపై వినియోగదారులు మోసాలను గుర్తిస్తే తమకు ఫిర్యాదు చేయాలని ఆయన చెప్పారు. లీగల్ మెట్రాలజీ (తూనికలు కొలతలు శాఖ) ద్వారా ధ్రువీకరించని, సంవత్సరానికి ఒకసారి రెన్యువల్ చేయించుకోకుండా తూనికల పరికరాలను వాడుతున్న వ్యాపారులపై కేసులు నమోదు చేసి పెద్ద మొత్తంలో జరిమానాలు విధించినట్లు అసిస్టెంట్ కంట్రోలర్ పగడాల సుధాకర్ గుర్తు చేశారు. వినియోగదారులు అప్రమత్తంగా ఉండి వ్యాపారుల మోసాలను గమనించాలని ఆయన సూచించారు. చికెన్ సెంటర్ లపై తమ శాఖ ద్వారా దాడులు నిర్వహిస్తామని తెలిపారు. మోసాలు చేస్తున్న చికెన్ సెంటర్ల వివరాలను వినియోగదారులు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

# మంత్రికి,ఎమ్మెల్యేకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపి అంబిక



**అనంతపురం ఆగస్టు 5 మనంన్యూస్** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖలమంత్రి మరియు అనంతపురం జిల్లా ఇన్చార్జి మంత్రి అయిన టీ.జి.భరత్ ది మంగళవారం పుట్టినరోజు కావడంతోఅనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశాడు. అలాగే కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పుట్టినరోజు మంగళవారం కావడంతో ఆయనకు కూడా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశాడు.



# చంద్రబాబు యాడాది పాలన అంత ఆర్భాటలకే పరిమితం

బాబు షూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న బీస్ మగ్బుల్

**తనకళ్ళు,ఆగస్టు 05 (మనంన్యూస్):** తనకల్లు మండలం గొల్లవారిపల్లి గ్రామంలో వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బిఎస్ మక్బూల్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బియస్ మక్బూల్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మరియు సూపర్ సిక్స్ హామీలు ప్రజలకు చేరాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్న వైఎస్ఆర్సిపి నాయకులు సూపర్ సిక్స్ , %ు=% కోడ్ హామీలపై ప్రజలు స్పందిస్తూ ఏడాది పాలనలో ఒక్కటంటే ఒక్కటి అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు బాబు శ్యూరిటీ, మోసం గ్యారెంటీ అనే కార్యక్రమంలో పాల్గొన్న పేద, మధ్యతరగతి , వ్యవసాయదారులు, వ్యవసాయ కూలీలు చంద్రబాబు హయాంలో ఎపుడూ జరిగినా మోసాన్ని, అబద్ధపు హామీలను, మోసపూరిత పాలన అని అన్నారు. ఈ కార్యక్రమంలో తనకల్లు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి, స్థానికులు సర్పంచ్ సరస్వతి, రమణ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, దుగునేపల్లి భయ్యా రెడ్డి, జంగం రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, నరసింహారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, పెద్దిరెడ్డి, తేజ రెడ్డి, ఆలీసాబ్, పీరుసాబ్, బాబ్జాన్, జనార్దన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తేజ రెడ్డి, శ్రీనాథ్, హైదర్ వలీ, భాష, సుబ్బి రెడ్డి




మరియు తనకల్లు మండల నాయకులు దేశాయి భక్తవత్సల రెడ్డి, దేశాయి సంజీవరెడ్డి, భాస్కర్ రెడ్డి, మాధవరెడ్డి,బిఎస్ కలాం, బిఎస్ నిజాం, విజయ లక్షమ్మ, హరినాథ్ రెడ్డి, ప్రకాష్, ఎంపీటీసీ హిమదర్ రెడ్డి మోహన, రాజారెడ్డి, రమణారెడ్డి అమీర్ అమానుల్లా రమేశ్ నాయక్, సూర్యనారాయణ, నరేంద్ర నరసింహులు, విశ్వనాథ్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, రామకృష్ణ నాగభూషణ, విద్యాసాగర్ రెడ్డి రెడ్డి కొండకుమర్ల ముస్తఫా, ఇక్బాల్ తాహిర్, సాబీర్,లక్ష్మీపతి, బాబ్జాన్,బాబు, కొల్లాయప్ప శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.